

ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ కార్యక్రమానికి హాజరైన అశేష జనవాహిని

గుడివాడ జనసంద్రం

కోలాహలంగా కొడాలి నాని నామినేషన్

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) నామినేషన్ కార్యక్రమం సందర్భంగా గుడివాడ జనసంద్రంగా మారింది. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో గురువారం కిక్కిరిసిపోయాయి. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణంలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సుమారు 25వేల మందికిగాపైగా స్వచ్ఛందంగా తరలి రావడంతో జనజాతరను తలపించింది.

- వైఎస్సార్ సీపీ శ్రేణులతో కిక్కిరిసిన గుడివాడ రహదారులు
- దారి పొడవునా ఎమ్మెల్యే కొడాలి నానికి నీరాజనాలు
- ర్యాలీలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రత్యేక ఆకర్షణగా ఎడ్లబండి

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నామినేషన్ వేసేందుకు వృషభ రాజాల రథం(ఎడ్లబండి)పై ర్యాలీగా వెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎడ్లబండిపై నామినేషన్ వేసేందుకు వెళుతున్న ఎమ్మెల్యే కొడాలి నానికి ప్రజలందరూ నీరాజనాలు పలికారు. ఎడ్లబండి హైలెట్‌గా నిలిచిందని స్థానికులు చర్చించుకున్నారు.



ర్యాలీలో ఆకట్టుకున్న విచిత్ర వేషధారణల ప్రదర్శన

గుడివాడరూరల్: ఎమ్మెల్యే కొడాలి నాని రాజేంద్రనగర్‌లోని స్వగృహం నుంచి పూజా కార్యక్రమాలు ముగించుకుని ప్రత్యేకంగా ఎడ్లబండిపై గురువారం నామినేషన్‌కు బయల్దేరుతుండగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన ఇంటికి చేరుకుని పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సతీమణి అనుపమ ఎమ్మెల్యే కొడాలి నానికి విజయ తిలకం దిద్ది మంగళ హారతులు ఇస్తూ నామినేషన్ ర్యాలీని ప్రారంభించారు. మచిలీపట్నం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికరాముతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ర్యాలీగా బయల్దేరారు. జై కొడాలి నాని, జైజై కొడాలి నాని అనే నినాదాల మధ్య ర్యాలీ మొదలైంది. ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ సందర్భంగా గుడివాడలో పండుగ వాతావరణం నెలకొంది. ర్యాలీకి కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. దీంతో గుడివాడ పట్టణంలో రహదారులన్నీ జన సునామీని తలపించాయి.

విజయోత్సవాన్ని తలపించిన ర్యాలీ

రాజేంద్రనగర్ స్వగృహం నుంచి ఎడ్లబండిపై బయల్దేరిన ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ ర్యాలీ ఏలూరురోడ్ మీదుగా నెహ్రూచౌక్ సెంటర్, మార్కెట్‌రోడ్, వాసవీచౌక్, పాత మున్సిపల్ కార్యాలయం మీదుగా సాగింది. ర్యాలీని చూసిన గుడివాడ ప్రజలు విజయోత్సవాన్ని తలపించిందని చర్చించుకున్నారు. ర్యాలీ సందర్భంగా డీజే సౌండ్లు, డప్పు వాయిద్యాలు, బాణసంచా మోతతో పట్టణంలోని రహదారులు దద్దరిల్లిపోయాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోయ నృత్యాలు, శక్తి వేషాలు, గరగర నృత్యాలు, కేరళ సాంప్రదాయ వాయిద్యాలు, తీన్మార్ డప్పులు, విచిత్ర వేషధారణ ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ర్యాలీలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, కాపు, వెలమ యువత ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించి సందడి చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు చింతల భాస్కరరావు, మట్టా జాన్‌విక్టర్, పెయ్యల ఆదాం, షేక్ బాజీతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.పద్మావతికి ఎమ్మెల్యే కొడాలి నాని తన నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), ఆయన తనయుడు కొడాలి అర్జున్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వల్లూరిపల్లి సుధాకర్, పాలడుగు రామ్‌ప్రసాద్, దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతరావు, పాలేటి చంటి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



ర్యాలీలో ఆకట్టుకున్న విచిత్ర వేషధారణల ప్రదర్శన



నామినేషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డప్పు వాయిద్యాలు



క్రేన్ సాయంతో గజమాలను ఎమ్మెల్యే కొడాలి నానికి వేస్తున్న అభిమానులు

పామర్రుకు పోటెత్తిన జనం

అట్టహాసంగా కైలే అనిల్‌కుమార్ నామినేషన్



వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు

పామర్రు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ గురువారం నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఎన్నడూ లేని విధంగా 25 వేలకు పైగా మంది వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఐదు మండలాల నుంచే కాకుండా పక్క నియోజకవర్గాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చారు. ర్యాలీని చూసేందుకు, ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపేందుకు ఉదయం నుంచే వేలాది మంది నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో రహదారుల వెంబడి పోటెత్తారు.

- స్వచ్ఛందంగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు
- ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావుతో కలిసి అనిల్‌కుమార్ నామినేషన్ దాఖలు
- భారీ ర్యాలీతో ప్రతిపక్ష నాయకుల గుండెల్లో వణుకు

పామర్రు: ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ వేలాది మంది కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీగా నామినేషన్ వేసేందుకు గురువారం ఆర్వో కార్యాలయానికి వచ్చారు. ర్యాలీ స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమై నాలుగురోడ్ల కూడలి వద్దకు చేరుకునే సరికి గుడివాడరోడ్డు, బందరురోడ్డు, విజయవాడ రోడ్డు, చల్లపల్లిరోడ్డు జన సంద్రంగా మారాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.

గజమాలతో సత్కారం

స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిందాబాద్ వైఎస్సార్ సీపీ, వర్ధిల్లాలి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం అంటూ అభిమానులు నినాదాలు చేశారు. వైఎస్సార్ సీపీ జెండాలలో ఉన్న రంగుల కాగితాలతో పూల వర్షం కురిపించారు.

సర్వమత ప్రార్థనలు

నాలుగు రోడ్ల కూడలి నుంచి భారీ ర్యాలీ బయలుదేరి స్థానిక గఫార్ సెంటర్ మీదుగా గంగానమ్మతల్లి ఆలయం వద్దకు చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే అమ్మవారికి విశేషంగా పూజాధికాలను చేశారు. అక్కడ మహిళలు ఎమ్మెల్యేకు హారతులిచ్చి వీర తిలకం దిద్దారు. గంగానమ్మ పూజారులు ఎమ్మెల్యేకు దిష్టిని తీశారు. అక్కడ నుంచి బయలుదేరి స్థానిక చాట్లవానిపురంలోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక చర్చిలు, మసీదులలో ప్రత్యేకంగా పార్థనలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా మళ్లీ కూడలి వద్దకు చేరుకున్నారు. దారి వెంబడి ప్రజలకు అభివాదం చేస్తూ బారికేడ్‌లు దాటి నామినేషన్‌కు బయలు దేరారు.

■ స్థానిక ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసేందుకు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అక్కడకు చేరుకున్నారు. అదేసమయంలో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు అక్కడకు వచ్చారు. ఆయనతో కలిసి ఎమ్మెల్యే తన నామినేషన్ పత్రాలను ఆర్వో బి.శ్రీదేవికి అందజేశారు.

■ **జగనన్న పాటతో కార్యకర్తల్లో జోష్**

ర్యాలీలో భాగంగా జెండాలు జతకట్టడమే మీ అజెండా.. అనే పాటకు అనుగుణంగా మహిళలు, యువకులు, కార్యకర్తలు నృత్యం చేస్తూ కార్యక్రమంలో ఉత్సాహం నింపారు. జై జగన్, జైజై జగన్ అంటూ పార్టీ శ్రేణులు చిందులు వేయడంతో ఆ ప్రాంతం అంతా సందడిగా మారింది. ర్యాలీ వెంబడి భారీ స్థాయిలో బాణసంచా కాల్చుతూ మందు గుండు సామగ్రిని పేల్చుతూ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

■ **ప్రతిపక్ష నాయకుల గుండెల్లో కలవరం**

ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నామినేషన్‌కు సుమారు 25వేల మందికి పైగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావడంతో ప్రతిపక్ష నాయకుల అభ్యర్థుల గుండెల్లో కలవరం మొదలైంది.

■ **సీఎం జగన్ ఆశీస్సులతో రెండో సారి నామినేషన్**

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో రెండో సారి నామినేషన్ వేసినట్లు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. నామినేషన్ వేసిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు ప్రజా సేవ చేసే అవకాశం 2019 నుంచి కలిగిందన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు మంచి చేసే నాయకులను ప్రజలు ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటారన్నారు. ఈ నామినేషన్‌కు హాజరైన అశేష జన వాహినిని చూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తి పోయి ఇంకా ఎన్ని కుట్రలు చేయాలో అని ఆలోచిస్తుంటాయని ఎద్దేవా చేశారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా ఈ ఎన్నికల్లో కూడా ప్రజల ఆశీస్సులతో జగనన్న అండతో గెలిచి తీరతామని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీకి బలమైన ప్రాంతం పామర్రు నియోజకవర్గమని పేర్కొన్నారు. రోజూ ప్రజలకు అనుగుణంగా నిరంతరం ప్రజా సేవకుడిగా ముందుకు వెళ్తానని, రానున్న కాలంలో గతంలో కన్నా ఎక్కువ మెజార్టీని అందిస్తారని భావిస్తున్నామన్నారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు మాట్లాడుతూ అనిల్‌కుమార్‌కు ఓటమి లేదని, నియోజకవర్గ ప్రజలు అందరూ అనిల్‌కు మంచి మెజార్టీని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా తనను, పామర్రు ఎమ్మెల్యేగా అనిల్‌కు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.



అనిల్‌కుమార్ నామినేషన్ సందర్భంగా ర్యాలీలో నృత్యం చేస్తున్న మహిళలు



మంటాడలో సందడి చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



భారీ ర్యాలీలో అశేష ప్రజానీకానికి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓట్లేయండి

కైకలూరు: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ హయాంలో ఐదేళ్లుగా చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి రానున్న ఎన్నికల్లో ఓట్లు వేయాలని డీఎన్నార్ సతీమణి వీరాకుమారి ప్రజలను కోరారు. ఆటపాక గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని గురువారం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కులం, మతం, పార్టీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే అందించారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రామారావు, ఎంపీటీసీ తమ్మిశెట్టి లక్ష్మి, నాయకులు రాము, కన్నా రమేష్, నాగేశ్వరరావు, నారాయణ, పెద్దిరాజు, శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.



ఆటపాక గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కైకలూరు: సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును ప్రజలు స్వచ్ఛగా వినియోగించుకోవాలని నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు, తమిళనాడుకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఎస్‌ఏ రామన్ చెప్పారు. కై కలూరు తహసీల్దారు కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం, సిబ్బంది పనితీరును గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కె.భాస్కర్, రిటర్నింగ్ అధికారి, శిక్షణ కలెక్టర్ శ్రీపూజ, అసిస్టెంటు రిటర్నింగ్ అధికారి ఎస్.పోతురాజు, తహసీల్దారు ఎస్ఎస్ఎస్ కుమారి, వంశీ, ఎలక్షన్ డీటీ కిరణ్, ఆర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదర్శ నాయకుడు సీఎం జగనన్న

ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: నిత్యం పేద ప్రజల కోసం ఆలోచిస్తూ వారి ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా సేవకుడిగా కృషి చేస్తున్న ఆదర్శ నాయకుడు సీఎం జగనన్న అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కలిదిండిలో కల్యాణి ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన మండలస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు బీవీ రావు పాల్గొన్నారు. డీఎన్నార్ మాట్లాడుతూ ప్రజలకు వద్దకు వెళ్లి ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకే ఉందని అన్నారు. బీవీ రావు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు మొదటి నుంచి అసత్య ప్రచారం చేస్తున్నారని ప్రజలంతా ఇది గమనిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే ఎమ్మెల్యే డీఎన్నార్‌ను, ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మండలస్థాయి పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

స్వచ్ఛందంగా తరలివెళ్లిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

పమిడిముక్కల: ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ఆటోలు, బైక్‌లు, ట్రాక్టర్లలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేసిన వారికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

మొవ్వ నుంచి..

మొవ్వ: పామర్రులో ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి మొవ్వ మండలం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండలంలోని కూచిపూడి, కోసూరు, నిడుమోలు, మంత్రిపాలెం, భట్లపెనుమర్రు, అయ్యంకి తదితర గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వెళ్లారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించండి

ముదినేపల్లి రూరల్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ కోరారు. పార్టీ కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ఏలూరు లోక్‌సభ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డీఎన్నార్, కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్ తరఫున మండలంలోని పేరూరులో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ సీపీ అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగనన్న మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తూ మహిళల ఆర్థికాభ్యున్నతికి పలురకాలుగా చేయుతనందిస్తున్నారన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ముందుకు వచ్చే ప్రతిపక్ష నేతలను ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మవద్దన్నారు. ఇచ్చినమాటకు కట్టుబడే వైఎస్సార్ సీపీ తరపున పోటీ చేస్తున్న డీఎన్నార్, సునీల్‌కుమార్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పేరూరులో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి, నాయకులు

ఎమ్మెల్సీ చొరవతో చికిత్స

మండవల్లి: అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి వైద్య సేవలు అందే విధంగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చర్యలు తీసుకుని తన ఉదారతను చాటుకున్నారు. మండలంలోని ఉనికిలి గ్రామానికి చెందిన జాజుల చింతారావు కంటి సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్సీ జయమంగళ ఆదేశాలతో ఆయన వ్యక్తిగత సహాయకుడు సాంబశివరావు ఉనికిలి వెళ్లి చింతారావును కైకలూరులోని ప్రైవేటు కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే



అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ వేడుక

మండవల్లి: కై కలూరు ప్రాజెక్ట్ పరిధిలోని మండలానికి చెందిన పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుక ఘనంగా నిర్వహించారు. ఉనికిలి, పెనుమాకలంక గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో రజని, శాంతి, రమాదేవి, మమ్మీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేలో సీడీపీఓ లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో విద్యాభ్యాసం చేసిన చిన్నారులు ఇప్పుడు పాఠశాలలకు ప్రమోట్ అవుతున్నారన్నారు. వేడుకలా వీడ్కోలు పలికేందుకు గ్రాడ్యుయేషన్‌డే నిర్వహించడం అభినందనీయమన్నారు. సూపర్‌వైజర్ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ కార్యక్రమానికి హాజరైన అశేష జనవాహిని

గుడివాడ జనసంద్రం

కోలాహలంగా కొడాలి నాని నామినేషన్

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) నామినేషన్ కార్యక్రమం సందర్భంగా గుడివాడ జనసంద్రంగా మారింది. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో గురువారం కిక్కిరిసిపోయాయి. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణంలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సుమారు 25వేల మందికిగాపైగా స్వచ్ఛందంగా తరలి రావడంతో జనజాతరను తలపించింది.

- వైఎస్సార్ సీపీ శ్రేణులతో కిక్కిరిసిన గుడివాడ రహదారులు
- దారి పొడవునా ఎమ్మెల్యే కొడాలి నానికి నీరాజనాలు
- ర్యాలీలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రత్యేక ఆకర్షణగా ఎడ్లబండి

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నామినేషన్ వేసేందుకు వృషభ రాజాల రథం(ఎడ్లబండి)పై ర్యాలీగా వెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎడ్లబండిపై నామినేషన్ వేసేందుకు వెళుతున్న ఎమ్మెల్యే కొడాలి నానికి ప్రజలందరూ నీరాజనాలు పలికారు. ఎడ్లబండి హైలెట్‌గా నిలిచిందని స్థానికులు చర్చించుకున్నారు.

గుడివాడరూరల్: ఎమ్మెల్యే కొడాలి నాని రాజేంద్రనగర్‌లోని స్వగృహం నుంచి పూజా కార్యక్రమాలు ముగించుకుని ప్రత్యేకంగా ఎడ్లబండిపై గురువారం నామినేషన్‌కు బయల్దేరుతుండగా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన ఇంటికి చేరుకుని పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సతీమణి అనుపమ ఎమ్మెల్యే కొడాలి నానికి విజయ తిలకం దిద్ది మంగళ హారతులు ఇస్తూ నామినేషన్ ర్యాలీని ప్రారంభించారు. మచిలీపట్నం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికరాముతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ర్యాలీగా బయల్దేరారు. జై కొడాలి నాని, జైజై కొడాలి నాని అనే నినాదాల మధ్య ర్యాలీ మొదలైంది. ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ సందర్భంగా గుడివాడలో పండుగ వాతావరణం నెలకొంది. ర్యాలీకి కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. దీంతో గుడివాడ పట్టణంలో రహదారులన్నీ జన సునామీని తలపించాయి.

విజయోత్సవాన్ని తలపించిన ర్యాలీ

రాజేంద్రనగర్ స్వగృహం నుంచి ఎడ్లబండిపై బయల్దేరిన ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ ర్యాలీ ఏలూరురోడ్ మీదుగా నెహ్రూచౌక్ సెంటర్, మార్కెట్‌రోడ్, వాసవీచౌక్, పాత మున్సిపల్ కార్యాలయం మీదుగా సాగింది. ర్యాలీని చూసిన గుడివాడ ప్రజలు విజయోత్సవాన్ని తలపించిందని చర్చించుకున్నారు. ర్యాలీ సందర్భంగా డీజే సౌండ్లు, డప్పు వాయిద్యాలు, బాణసంచా మోతతో పట్టణంలోని రహదారులు దద్దరిల్లిపోయాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోయ నృత్యాలు, శక్తి వేషాలు, గరగర నృత్యాలు, కేరళ సాంప్రదాయ వాయిద్యాలు, తీన్మార్ డప్పులు, విచిత్ర వేషధారణ ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ర్యాలీలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, కాపు, వెలమ యువత ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించి సందడి చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు చింతల భాస్కరరావు, మట్టా జాన్‌విక్టర్, పెయ్యల ఆదాం, షేక్ బాజీతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.పద్మావతికి ఎమ్మెల్యే కొడాలి నాని తన నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), ఆయన తనయుడు కొడాలి అర్జున్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వల్లూరిపల్లి సుధాకర్, పాలడుగు రామ్‌ప్రసాద్, దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతరావు, పాలేటి చంటి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ర్యాలీలో ఆకట్టుకున్న విచిత్ర వేషధారణల ప్రదర్శన



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



ర్యాలీలో ఆకట్టుకున్న విచిత్ర వేషధారణల ప్రదర్శన



నామినేషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డప్పు వాయిద్యాలు



క్రేన్ సాయంతో గజమాలను ఎమ్మెల్యే కొడాలి నానికి వేస్తున్న అభిమానులు

కొడాలి నామినేషన్‌కు స్వచ్ఛందంగా తరలిన నాయకులు

గుడివాడరూరల్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు గురువారం స్వచ్ఛందంగా తరలి వెళ్లారు. లింగవరం వద్ద వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. దొండపాడు నుంచి వచ్చే ర్యాలీని ఎంపీపీ గద్దె పుష్పరాణి జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరునా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు విక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

పామర్రుకు పోటెత్తిన జనం

అట్టహాసంగా కైలే అనిల్‌కుమార్ నామినేషన్



వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు

పామర్రు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ గురువారం నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఎన్నడూ లేని విధంగా 25 వేలకు పైగా మంది వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఐదు మండలాల నుంచే కాకుండా పక్క నియోజకవర్గాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చారు. ర్యాలీని చూసేందుకు, ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపేందుకు ఉదయం నుంచే వేలాది మంది నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో రహదారుల వెంబడి పోటెత్తారు.

- స్వచ్ఛందంగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు
- ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావుతో కలిసి అనిల్‌కుమార్ నామినేషన్ దాఖలు
- భారీ ర్యాలీతో ప్రతిపక్ష నాయకుల గుండెల్లో వణుకు

పామర్రు: ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ వేలాది మంది కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీగా నామినేషన్ వేసేందుకు గురువారం ఆర్వో కార్యాలయానికి వచ్చారు. ర్యాలీ స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమై నాలుగురోడ్ల కూడలి వద్దకు చేరుకునే సరికి గుడివాడరోడ్డు, బందరురోడ్డు, విజయవాడ రోడ్డు, చల్లపల్లిరోడ్డు జన సంద్రంగా మారాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.

గజమాలతో సత్కారం

స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిందాబాద్ వైఎస్సార్ సీపీ, వర్ధిల్లాలి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం అంటూ అభిమానులు నినాదాలు చేశారు. వైఎస్సార్ సీపీ జెండాలలో ఉన్న రంగుల కాగితాలతో పూల వర్షం కురిపించారు.

సర్వమత ప్రార్థనలు

నాలుగు రోడ్ల కూడలి నుంచి భారీ ర్యాలీ బయలుదేరి స్థానిక గఫార్ సెంటర్ మీదుగా గంగానమ్మతల్లి ఆలయం వద్దకు చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే అమ్మవారికి విశేషంగా పూజాధికాలను చేశారు. అక్కడ మహిళలు ఎమ్మెల్యేకు హారతులిచ్చి వీర తిలకం దిద్దారు. గంగానమ్మ పూజారులు ఎమ్మెల్యేకు దిష్టిని తీశారు. అక్కడ నుంచి బయలుదేరి స్థానిక చాట్లవానిపురంలోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక చర్చిలు, మసీదులలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా మళ్లీ కూడలి వద్దకు చేరుకున్నారు. దారి వెంబడి ప్రజలకు అభివాదం చేస్తూ బారికేడ్‌లు దాటి నామినేషన్‌కు బయలు దేరారు.

■ స్థానిక ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసేందుకు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ అక్కడకు చేరుకున్నారు. అదేసమయంలో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు అక్కడకు వచ్చారు. ఆయనతో కలిసి ఎమ్మెల్యే తన నామినేషన్ పత్రాలను ఆర్వో బి.శ్రీదేవికి అందజేశారు.

■ **జగనన్న పాటతో కార్యకర్తల్లో జోష్**

ర్యాలీలో భాగంగా జెండాలు జతకట్టడమే మీ అజెండా.. అనే పాటకు అనుగుణంగా మహిళలు, యువకులు, కార్యకర్తలు నృత్యం చేస్తూ కార్యక్రమంలో ఉత్సాహం నింపారు. జై జగన్, జైజై జగన్ అంటూ పార్టీ శ్రేణులు చిందులు వేయడంతో ఆ ప్రాంతం అంతా సందడిగా మారింది. ర్యాలీ వెంబడి భారీ స్థాయిలో బాణసంచా కాల్చుతూ మందు గుండు సామగ్రిని పేల్చుతూ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

■ **ప్రతిపక్ష నాయకుల గుండెల్లో కలవరం**

ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నామినేషన్‌కు సుమారు 25వేల మందికి పైగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావడంతో ప్రతిపక్ష నాయకుల అభ్యర్థుల గుండెల్లో కలవరం మొదలైంది.

■ **సీఎం జగన్ ఆశీస్సులతో రెండో సారి నామినేషన్**

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో రెండో సారి నామినేషన్ వేసినట్లు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. నామినేషన్ వేసిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు ప్రజా సేవ చేసే అవకాశం 2019 నుంచి కలిగిందన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు మంచి చేసే నాయకులను ప్రజలు ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటారన్నారు. ఈ నామినేషన్‌కు హాజరైన అశేష జన వాహినిని చూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తి పోయి ఇంకా ఎన్ని కుట్రలు చేయాలో అని ఆలోచిస్తుంటాయని ఎద్దేవా చేశారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా ఈ ఎన్నికల్లో కూడా ప్రజల ఆశీస్సులతో జగనన్న అండతో గెలిచి తీరతామని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీకి బలమైన ప్రాంతం పామర్రు నియోజకవర్గమని పేర్కొన్నారు. రోజూ ప్రజలకు అనుగుణంగా నిరంతరం ప్రజా సేవకుడిగా ముందుకు వెళ్తానని, రానున్న కాలంలో గతంలో కన్నా ఎక్కువ మెజార్టీని అందిస్తారని భావిస్తున్నామన్నారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు మాట్లాడుతూ అనిల్‌కుమార్‌కు ఓటమి లేదని, నియోజకవర్గ ప్రజలు అందరూ అనిల్‌కు మంచి మెజార్టీని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా తనను, పామర్రు ఎమ్మెల్యేగా అనిల్‌కు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.



అనిల్‌కుమార్ నామినేషన్ సందర్భంగా ర్యాలీలో నృత్యం చేస్తున్న మహిళలు



మంటాడలో సందడి చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



భారీ ర్యాలీలో అశేష ప్రజానీకానికి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

స్వచ్ఛందంగా తరలివెళ్లిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

పమిడిముక్కల: ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం స్వచ్ఛందంగా పామర్రుకు తరలివెళ్లారు. ఆటోలు, బైక్‌లు, ట్రాక్టర్లలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేసిన వారికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

మొవ్వ నుంచి..

మొవ్వ: పామర్రులో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి మొవ్వ మండలం నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండలంలోని కూచిపూడి, కోసూరు, నిడుమోలు, మంత్రిపాలెం, భట్లపెనుమర్రు, అయ్యంకి తదితర గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వెళ్లారు.

తోట్లవల్లూరు: ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పామర్రుకు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ఆటోలు, కార్లు, ట్రాక్టర్లలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు ఉత్సాహంగా ఎమ్మెల్యే కైలే నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. యువకులు బైక్‌లపై ర్యాలీలతో హోరెత్తించారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ రాజేంద్ర, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ పీఎస్ కోటేశ్వరరావు తదితరులు పామర్రు వెళ్లిన వారిలో ఉన్నారు.

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

పామర్రు: రానున్న ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించి, శాంతి భద్రతలను కాపాడాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నరహరి సింగ్ భంగర్ అన్నారు. స్థానిక ఆర్వో కార్యాలయాన్ని ఆయన గురువారం పరిశీలించారు. కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియను, శాంతి భద్రతల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. దిశా డీఎస్పీ శ్రీనివాస్, రిటర్నింగ్ అధికారి బి.శ్రీదేవి పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలి

నందివాడ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మరోసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని పెదవిరివాడలో గురువారం ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కొడాలి నానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. తొలుత ఇంటింటికీ వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు హారతులు పట్టి తిలకాలు దిద్దారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యురాలు కందుల దుర్గాకుమారి, సర్పంచ్ గోవాడ విజయకుమారి, ఉప సర్పంచ్ పి.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు అశోక్, నాయకులు రామ్మోహనరెడ్డి, కుమార్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, కె.నాగరాజు, తోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నందివాడ మండలం పెదవిరివాడ ప్రచారంలో ఎమ్మెల్యే కొడాలి నాని

ఉపకరణాల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గుడివాడరూరల్: దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు ఏర్పాటు చేసి ఉచిత ఉపకరణాల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ కోఆర్డినేటర్ కె.రాములునాయక్ పేర్కొన్నారు. స్థానిక ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద ఒకటో తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని గురువారం నిర్వహించారు. డీవైఈఓ ఐ.పద్మారాణితో కలసి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉపకరణాలు అందజేస్తామన్నారు. డీసీఈబీ సెక్రటరీ జానీసాహెబ్, సెక్టోరల్ అధికారి రాంబాబు, వైద్యులు ఎం.జయకుమార్, నాగజ్యోతి, దమయంతి, రాజేష్, లావణ్య, సౌమ్యలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

తోట్లవల్లూరు: మండలంలోని చాగంటిపాడు శివారు పిల్లివానిలంక సమీపంలోని ఖజానలంకలో జొన్నల శ్రీనివాసరెడ్డి అనే రైతు పొలాల పక్కన గుర్తు తెలియని పురుషుడి మృతదేహాన్ని పోలీసులు గురువారం గుర్తించారు. శరీరంపై ఎలాంటి దుస్తులు లేవని, మృతదేహానికి 10 అడుగుల దూరంలో ఒక లుంగీ, పొలం గట్టుపై చెప్పులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు 35 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండే అవకాశం ఉందన్నారు. అతడు చనిపోయి ఏడు నుంచి 10 రోజులై ఉంటుందని అంచనా వేస్తున్నారు. శరీరం పూర్తిగా పాడైపోయి దుర్వాసన వెదజల్లుతోంది. మృతదేహాన్ని ఎస్‌ఐ విశ్వనాథ్ పరిశీలించి వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఐదు నామినేషన్ల దాఖలు

పామర్రు: పామర్రు ఎస్సీ నియోజకవర్గ పరిధిలో గురువారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.శ్రీదేవి తెలిపారు. వైఎస్సార్ సీపీ) తరపున కైలే అనిల్‌కుమార్, జైభీమ్ నేషనల్ పార్టీ తరపున శిరీష రాణి నాయుడు, టీడీపీ తరపున వర్లరామయ్య, వర్ల కుమార్ రాజా, నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున దొవ్వూరి ఏసు దాసు నామినేషన్ దాఖలుచేశారని పేర్కొన్నారు.

సమాజ సేవలో యువతదే కీలక పాత్ర

పామర్రు: సమాజ సేవలో యువత కీలక పాత్ర పోషించాలని ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల పేర్కొన్నారు. స్థానిక చాట్లవానిపురంలోని విజన్ లైఫ్ సెంటర్‌లో యువత సమాజ సేవలు ఎలా ఉండాలో అనే అంశంపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. మరో ముఖ్య అతిథిగా డాక్టర్ పాల్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

పామర్రు: దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత గుర్తించి, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ అన్నారు. పామర్రు మండలానికి చెందిన రెవెన్యూ ఉద్యోగి జువ్వనపూడి విజయ్ వివాహం సందర్భంగా వచ్చిన బంధువులకు అతిథులకు ఓటు ప్రాధాన్యతను తెలిపే కరపత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సురేష్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ప్రజల చేత, ప్రజల కోసం పని చేసే ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల జీవితాలను తలరాతను మార్చే శక్తి ఓటర్లకు ఉందన్నారు. వేసే ప్రతి ఓటు రాబోయే భవిష్యత్ తరాల మనుగడను నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు మేడేపల్లి సుబ్బారావు, పందు తదితరులు పాల్గొన్నారు.